

రహ్మత్‌నగర్ డివిజన్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

వెంగళరావునగర్ కాలనీలో..

మణికొండ ఆర్‌కే సర్కిల్ వద్ద గాంధీజీ జయంతి వేడుకల్లో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి , తదితరులు



శంషాబాద్ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, తదితరులు

బోరబండ సైట్-4, 5 సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మైనార్టీలు

అత్తాపూర్ డివిజన్, హైదర్‌గూడలో జరిగిన జయంతి వేడుకల్లో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, నాయకులు

మహనీయుడు గాంధీజీ

పలు ప్రాంతాల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.. నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

జాతిపిత, మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, అధికారులు జాతిపిత దేశానికి సేవలను కొనియాడారు. జాతిపిత చూపిన మార్గం ఆచరణీయం అని, అహింసా సిద్ధాంతంతో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు.

వెంగళరావునగర్, అక్టోబర్ 2 : వెంగళరావునగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి , వెంగళరావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రెసిడెంట్ రేఖ, వెంగళరావునగర్ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో..

ఎర్రగడ్డ: బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వయోవృద్ధులు అబ్దుల్‌రహ్మాన్, ఖాజా మొయినుద్దీన్, బీఆర్ఎస్ నేత ఫయాజ్‌ఖాన్, సయ్యద్‌ఖమర్, మురళి, ఫరీద్, ఇక్బాల్, హాషమ్, సలీమ్, ఘయాజ్, ఎజాజ్, రియాజ్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, అఫ్రోజ్, సోహెయిల్ తదితరులు పాల్గొన్నారు. హేమావతినగర్‌లో జరిగిన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, హేమావతినగర్ అధ్యక్షుడు కె.బాలు, నర్సింగ్‌రావు, జంగయ్య, బి.నర్సింగ్, చంద్రశేఖర్‌గౌడ్, రామకృష్ణ, నవీన్, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో..

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేశ్‌రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీశ్, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు అనిత, మాధవి, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

- తెలంగాణ భవన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గుర్రంపల్లి యాదగిరి, పాశం నరేందర్‌రెడ్డి, నాయకులుపాల్గొన్నారు.
- హైదర్‌గూడలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, కొలన్ సుభాష్‌రెడ్డి, వనం నర్సింహ, సోమారం రాజ్‌కుమార్, మోండ్ర కొమురయ్య, నారగూడెం మల్లారెడ్డి, సాబాద్ విజయ్‌కుమార్, మద్దూరి బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్, తదితరులు

తెలంగాణ భవన్‌లో..

ఖైరతాబాద్ : మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని దివంగత లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి , తదితరులు నివాళులర్పించారు.

శంషాబాద్ మున్సిపాలిటీలో..

శంషాబాద్ రూరల్ : శంషాబాద్ మున్సిపాలిటీలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండిగో పాల్, కమిషనర్ సుమన్‌రావు, కౌన్సిలర్లు అజయ్, జాంగీర్‌ఖాన్, చెన్నం అశోక్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ డైరెక్టర్లు బుర్కుంట సతీశ్, మంచర్ల మోహన్‌రావు, రాజేందర్, వెంకట్‌రెడ్డి, రాచమల్ల రమేశ్, గుండి చరణ్, కొమ్మగోపాల్ పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్ డివిజన్‌లో..

జూబ్లీహిల్స్ : రహ్మత్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్రహ్మశంకర్ నగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో పాల్గొని రోడ్ల వెంట చెత్తను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణగూడ గాంధీకుటీర్ బస్తీలో..

హిమాయత్‌నగర్ : నారాయణగూడ గాంధీకుటీర్ బస్తీలో ఉన్న గాంధీజీ విగ్రహానికి భూలక్ష్మీ ఆలయం కమిటీ అధ్యక్షుడు తోట శివకుమార్ ముదిరాజ్, తదితరులు పూలమా లలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్స్ శ్రీనివాస్ ప్రసాద్, ఐలమ్మ, నేతలు కిరణ్‌కుమార్ గౌడ్, వేణు, గోవింద్, కృష్ణ, కుమార్, రాజు, దాస్, తదితరులు పాల్గొన్నారు.

గండిపేట మండల పరిధిలో..

మణికొండ : గండిపేట మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. మణికొండ ఆర్‌కే సర్కిల్ వద్ద కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు.

- మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాం ధూళిపాళ అధ్యక్షతన నెక్నాంపూర్‌లో కంబగళ్ల ధనరాజ్‌తో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సమస్యలపై చర్చించారు. రహదారుల నిర్వహణ, మంచినీటి సదుపా యం, ట్రాఫిక్ సమస్య, తీవ్ర కరెంటు సమస్యలు, పార్టీ క్యాడర్‌కి ట్రైనింగ్, స్ట్రీట్ లైట్స్, జంతు సంరక్షణ సెంటర్, బస్టాప్‌ల నిర్వహణ వాటిపై చర్చించారు.
- బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

తెలంగాణ పోలీస్ అకాడమీలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన డిప్యూటీ డైరెక్టర్ అడ్మిన్‌స్టేషన్ సునీతామోహన్, అసిస్టెంట్ డైరెక్టర్లు అడ్మిన్ ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అవుట్‌డోర్ ఏడీ రమణ, శ్రీదేవి, డీఎస్పీలు కృష్ణ, జగదీశ్వర్,తిరుపతి

నెక్నాంపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు సీతారాం ధూళిపాళ ,తదితరులు

పేదలకు పునరావాసం కల్పించాకే
మూసీ ప్రక్షాళన చేపట్టాలి

హిమాయత్‌నగర్,అక్టోబర్ 2: పేదలకు పునరావాసం కల్పించాకే మూసీ ప్రక్షాళన చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైడ్రాను ఉపయోగించి ఆక్రమణలపేరుతో పేదల ఇండ్లను కూల్చవద్దని, వారికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలు, నాలాలు, చెరువులు, కుంటలను ఆక్రమించుకుని విల్లాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లతో ఉన్న నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో అధికశాతం పేద ప్రజలే నివాసం ఉంటున్నారని, వీరంతా కూలీ పని, చిన్న,చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పేదలపై ప్రతాపం చూపాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.

ఆకట్టుకున్న ప్యారీస్ ఫ్యాషన్ వీక్..

ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన ప్యారీస్ ఫ్యాషన్ వీక్ ఆకట్టుకుంది. భారతీయ సంప్రదాయ దుస్తుల్లో విదేశీ బామలు ర్యాంప్‌వాక్ చేశారు. - ఖైరతాబాద్, అక్టోబర్ 2

ప్రభుత్వ దవాఖానలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

మణికొండ, అక్టోబర్ 2: పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహన పెంచుకొని శుభ్రంగా ఉంచుకోవాలని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా గత నెల 17న నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, ట్రోఫీలను అందజేశారు. నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలను తొలగించి.. రోడ్లను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ టి.కృష్ణ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆదిత్యారెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, నరేశ్, పద్మవీరారెడ్డి, డీఈ నర్సింహారాజు, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ యోగేశ్, అకౌంటెంట్ కృష్ణయ్య, ఆర్ఐ అఖిల్, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

బండ్లగూడ,అక్టోబర్ 2: సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణను రాజేంద్రనగర్ జలమండలి జనరల్ మేనేజర్ లక్ష్మి బుధవారం ప్రారంభించారు. 90 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మురుగునీరు లేకుండా చూడటం, ఇంటింటా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయించడం, సీవరేజ్‌పైపులైన్లలో వ్యర్థాలను తొలగించడంవంటి పనులపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

జూబ్లీహిల్స్,అక్టోబర్2: రక్తదానం ప్రాణదానంతో సమానమని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ట్రైనింగ్ విభాగపు డైరెక్టర్ మాధవితో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐటీ, గణాంక శాఖలో ట్రైనీ ఆఫీసర్స్ 100 మందికిపైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సౌజన్య రాణి, నిమ్స్ బ్లడ్ బ్యాంక్ నుంచి డాక్టర్ గాయత్రి, బిడుగు శేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య జీవనం

హిమాయత్‌నగర్, అక్టోబర్ 2: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఆరోగ్యకరమైన జీవనం సాగించవచ్చని అంబర్‌పేట సర్కిల్-16 ఏఎంహెచ్‌వో హేమలత అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దినోత్సవం, బతుకమ్మ సంబురాలను బుధవారం నారాయణగూడలోని మెల్కోటే పార్కు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ఎక్కడ పడితే అక్కడ చెత్త, చెదారం వేయకుండా స్వచ్ఛ ఆటోలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ తిరుపతి నాయక్, ఎస్ఎఫ్ఏలు సోమయ్య, సతీష్‌చంద్ర, మధు, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 2: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం శంషాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన చీపుర్లుతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ కలలు కన్న భారతదేశాన్ని తయారు చేయడానికి దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని వివరించారు. ప్రతి ఒక్కనూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఎవరికి వారు పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకుడు ప్రేమ్‌రాజ్, మాజీ జిల్లాధ్యక్షుడు అంజన్‌కుమార్‌గౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నందకిశోర్, కొండ పరమేశ్‌గౌడ్, దేవేందర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా స్పెషల్ డ్రైవ్

జూబ్లీహిల్స్,అక్టోబర్2: సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు లేకుండా.. భూగర్భ జలాలు పెంపొందించేలా చేపడుతున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం రహ్మత్‌నగర్ డివిజన్ , టి. అంజయ్య నగర్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేందర్ నాయక్, జీహెచ్ఎంసీ ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్, హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో నీటి ఇబ్బందులు పరిష్కరిస్తాం

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 2: ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప పింక్ క్వార్టర్స్‌లో మంచినీటి సరఫరాపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం జలమండలి అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. గత కొన్ని రోజులుగా మంచినీటి సరఫరా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులూ తలెత్తకుండా మూడు రోజుల్లో మంచినీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతలో భాగస్వాములు కావాలి

ఖైరతాబాద్, అక్టోబర్ 2 : స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలంటూ జీహెచ్ఎంసీ, కమలాపురి కాలనీ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవా కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు, కార్డియాలజీ సర్జన్ డాక్టర్ గోఖలే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా 240 లీటర్ల సామార్థ్యం కలిగిన 25 లిటర్ డబ్బాలను జీహెచ్ఎంసీ సిబ్బందికి అందజేశారు.

- జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖైరతాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కళాశాలలో 'స్వచ్ఛత' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఫుట్‌బాల్ స్కేటింగ్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: రాష్ట్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. బుధవారం మామిడిపల్లి(రంగారెడ్డి)లో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజీఎమ్)లో సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. కొత్త కార్యవర్గంలో ఖాజా పాషా(అధ్యక్షుడు), నసీరుద్దీన్(ఉపాధ్యక్షుడు), రాజిరెడ్డి(కార్యదర్శి), ఎహసాన్ అహ్మద్(సంయుక్త కార్యదర్శి), షాజన్ బేగమ్(కోశాధికారి) ఎన్నికయ్యారు.

టీటీ చాంప్ రిషబ్‌సింగ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో రిషబ్ సింగ్, అనియా ఆనంద్ విజేతలుగా నిలిచారు. బాలుర అండర్-17 విభాగంలో తరుణ్ కేదార్‌నాథ్, అక్షయ్ వరుసగా రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నారు. బాలికల కేటగిరీలో శ్రీవిద్య, శ్రీ సాన్వి రన్నరప్‌గా నిలిచారు. బుధవారం సికింద్రాబాద్ గుజరాతీ సేవామండల్ వేదికగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో డీసీపీ మధుకర్, టీఎస్‌టీటీఏ ప్రధాన కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, కోశాధికారి రాజ్‌కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డెక్కన్ డెర్బీ విజేత అర్కాడియన్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: మలక్‌పేటలోని హైదరాబాద్ రేస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డెక్కన్ డెర్బీ చాంపియన్‌షిప్‌లో అర్కాడియన్ టీమ్ విజేతగా నిలిచింది. బుధవారం ఆఖరి వరకు హోరాహోరీగా రైడింగ్ అర్కాడియన్ టీమ్ తరపున జాకీ సక్లయిన్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. గుర్రాన్ని అద్భుతంగా దౌడ్ తీపిస్తూ అందరికంటే అగ్రస్థానంలో నిలిపాడు. టోర్నీ విజేతగా నిలిచిన అర్కాడియన్ టీమ్ ఓనర్ సైరస్ పాలియా, ఫ్రెనీ పాలియాకు నిర్వాహకులు రూ.94లక్షల ప్రైజ్‌మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేస్ క్లబ్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, రేస్‌టు విన్ వ్యవస్థాపకుడు వై గోపీరావు పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖ డిజైనర్ శివన్, నరేశ్ వైవిధ్యంగా రూపొందించిన డ్రెస్సులతో మోడళ్లు క్యాట్‌వాక్‌తో అలరించారు.

బతుకమ్మ సంబురాలు..

బతుకమ్మ సంబురాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం బండ్లగూడ జాగీర్ హైదర్షాకోట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దాత్రి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ శ్రీలత సురేశ్‌గౌడ్, మహిళలు

శ్రీ కృష్ణానగర్ ఏ బ్లాక్ హనుమాన్ టెంపుల్ వెనక ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వ్యక్తి అదృశ్యం

కోట నరేశ్(ఫైల్)

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 2 : ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బుధవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఊటుపల్లి గ్రామానికి చెందిన కోట నరేశ్(36) గత నెల 24న భార్యతో గొడవపడి.. 25న ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలు, బంధువు లు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కడుపులో కత్తి గుచ్చుకుని..

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

వెంగళరావునగర్, అక్టోబర్ 2: అనుమానాస్పద స్థితిలో కడుపులో కత్తి దిగి.. దవాఖానలో చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బల్కంపేటకు చెందిన సర్దార్ గురుప్రీత్ సింగ్(26) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఇటీవల ఉద్యోగం మానేశాడు. బుధవారం అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో అమీర్‌పేట గురుద్వారా సమీపంలోని కుమ్మరి బస్తీలో ఉండే గురుప్రీత్ సింగ్ పెద్దనాన్న కుమారుడు బల్బీర్‌సింగ్ ఇంటికి వెళ్లాడు. ఆ తరువాత తెల్లవారు జామున బంధువులు.. గురుప్రీత్ సింగ్ తండ్రి భగత్‌సింగ్‌కు ఫోన్ చేశారు. కడుపులో కత్తి గుచ్చుకోవడంతో పై అంతస్థు నుంచి మూడో అంతస్థు మెట్ల వద్ద పడి గాయపడ్డాడని, స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు దవాఖానకు తరలించామని చెప్పారు. వెంటనే తండ్రి భగత్‌సింగ్ దవాఖానకు చేరుకున్నాడు. చికిత్స పొందుతూ గురుప్రీత్ సింగ్ ఉదయం 6 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. ఈ మేరకు తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాగిన మైకంలో పై అంతస్థు నుంచి మూడో అంతస్థు మెట్లపై గురుప్రీత్ సింగ్ పడిన సమయంలో సంప్రదాయం ప్రకారం నుడుముకు ఉన్న కంజర్(కత్తి) కడుపులో గుచ్చుకోవడంతో గాయపడ్డాడని, దీంతో బంధువులు దవాఖానలో చేర్చారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ప్రైవేటు దవాఖాన వైద్యులు ఇచ్చిన నివేదికలో కడుపులో లోతుగా కత్తి గుచ్చుకోవడంతో ట్రావుమాటిక్ కార్డియాక్ అరెస్ట్ జరిగి మృతి చెందాడని పేర్కొన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించామని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని ఏసీపీ వెంకటరమణ తెలిపారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 2 : దసరా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ సీఐ నరేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్టేషన్ పరిధిలోని దుర్గామాత విగ్రహాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. దసరా నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావనను అలవర్చుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 2: ప్రతి ఒక్కరూ భక్తిభావనను అలవర్చుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్ పేర్కొన్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో మహాలయ అమావాస్యను పురస్కరించుకొని బుధవారం